
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 85 | శనివారం 20 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# కోల్డ్‌ప్రెస్డ్ వేరుశనగ నూనె కొంటున్నా!.. ఓకేనా!!

### సతీమణి భువనేశ్వరితో ఫోన్లో మాట్లాడిన సీఎం చంద్రబాబు

### ఆర్గానిక్ వేరుశనగ గానుగను సందర్శించిన సీఎం

### ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు నాగభూషణానికి సీఎం ప్రశంస

**(అంకుశం, చిలకలూరి పేట, జూన్ 20):**
అన్నదాత సుఖీభవ కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... లింగంగుంట్లలో ప్రకతి వ్యవసాయం చేస్తోన్న రైతు గుడిపల్లి నాగభూషణంకు చెందిన పొలాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు నాగభూషణం తాను చేపడుతున్న ప్రకతి వ్యవసాయ విధానాన్ని సీఎం చంద్రబాబుకు వివరించారు. గత నాలుగేళ్లుగా ప్రకతి వ్యవసాయం చేస్తున్నామని నాగభూషణం తెలిపారు. ప్రకతి వ్యవసాయం వల్ల పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు భూసారం, దిగుబడులు పెరిగి వ్యవసాయం లాభాదయకంగా మారిందని సీఎంకు వివరించారు. రాష్ట్రంలో ప్రకతి వ్యవసాయాన్ని ప్రొత్సహిస్తున్నామని... రసాయనాల వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామని సీఎం చెప్పారు. ప్రకతి వ్యవసాయం ద్వారా తనకు కలిగిన లబ్ధిని, ప్రయోజనాలను నాగభూషణం ముఖ్యమంత్రికి వివరించారు. నాగభూషణం లాంటి రైతులే ప్రకతి వ్యవసాయానికి ఆదర్శంగా నిలుస్తారని సీఎం చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో నాగభూషణానికి చెందిన గానుగను కూడా ముఖ్యమంత్రి పరిశీలించారు. వేరుశనగ, నువ్వులు, కొబ్బరి తదితర నూనెగింజలను సహజ పద్ధతిలో గానుగ ద్వారా నూనె ఉత్పత్తి చేస్తున్నట్టు నాగభూషణం వివరించారు. గానుగ ఏర్పాటు అదనపు ఆదాయ వనరుగా మారిందని, ఇటువంటి సంప్రదాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. తాము ఉత్పత్తి చేస్తున్న కోల్డ్‌ప్రెస్డ్ వేరుశెనగ నూనెను అనేక మందికి సరఫరా చేస్తున్నామని, మీరు కూడా వినియోగించాలని ముఖ్యమంత్రిని నాగభూషణం కోరారు. ఇంట్లో ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే తన సతీమణి భువనేశ్వరిని అడగాలంటూ అక్కడి నుంచే ఆమెకు ఫోన్ చేసి మాట్లాడి ఒక లీటరు వేరుశనగ నూనెను సీఎం చంద్రబాబు కొనుగోలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి గో ఆధారిత ప్రకతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించారు. జీవామతం, ఘన జీవామతం, వేపాస్త్రం వంటి సహజ వ్యవసాయ ఉత్పాదనలను స్థానికంగా లభించే వనరులతో తయారు చేసి రైతులకు అందజేస్తున్న విధానాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ప్రకతి వ్యవసాయం చేసేందుకు రైతులకు శిక్షణ, ప్రదర్శనలు, సాంకేతిక సహాయాన్ని కూడా ఈ కేంద్రం అందిస్తోందని నాగభూషణం చెప్పారు. ఆ తర్వాత బొప్పాయి తోటను పరిశీలించి..రైతు అందించిన బొప్పాయి పండును సీఎం తిన్నారు. బొప్పాయితో పాటు ఇతర పంటలను సాగుతో జీవ వైవిధ్యం పెరగడంతో పాటు భూసారం, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడుతోందని రైతు వివరించారు. చీడపీడల నివారణకు కూడా ఇది దోహదపడుతోందని నాగభూషణం సీఎం చంద్రబాబుకు వివరించారు.



## విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు

### టీడీపీ పాలనలోనే చేనేతలకు స్వర్ణయుగం

### చేనేత --జౌళి శాఖ -- 2 ఏళ్లలో ఎంతో ప్రగతి

### మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి ఎస్.సవిత



**(అంకుశం, అమరావతి, జూన్ 20):**
టీడీపీ పాలనలో చేనేతలకు స్వర్ణయుగం అని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి వివరాలను శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారు ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమి స్తున్నారు.. చేనేత రంగానికి పూర్వవైభం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ

- మిగతా2లో

## విలువలను కాపాడాలి... భావితరాలకు అందించాలి

### యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం

### ఉండవల్లిలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

### బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగసాధనను తిలకించిన సీఎం



**(అంకుశం, అమరావతి, జూన్ 20):**
మన సంస్కృతి, విలువలే భారతదేశాన్ని ప్రపంచానికి విశ్వగురు స్థానంలో నిలిపాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సంస్కతి, విలువలను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. యోగాంధ్ర లోగో ఉన్న చొక్కాను ధరించి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా రామ్ దేవ్ నేతత్వంలో జరిగిన యోగభ్యాసాన్ని ముఖ్యమంత్రి తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగాసనాలను సీఎం చంద్రబాబుకు రామ్ దేవ్ వివరించారు. సీఎం చంద్రబాబు ఎదుట చక్రాసనం, వశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసనం,

- మిగతా2లో

## రాగి జావ బాగుందా..

### అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి రాగి జావ తాగిన సీఎం చంద్రబాబు

**(అంకుశం, చిలకలూరిపేట, జూన్ 20):**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సందర్శించారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లింగంగుంట్ల గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి తొలుత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నెట్ జీరో విధానంలో భాగంగా రూ.32 కోట్లతో రాష్ట్రంలోని 44,346 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లు, పాత్రలను అందజేస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి లింగంగుట్ల అంగన్వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలను అందించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని సరుకుల నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముందుగా టీచర్, సహాయకురాలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు ఇచ్చే పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందిస్తోన్న సేవలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇండక్షన్ స్టవ్‌ను అందుకున్న అంగన్వాడీ సహాయకురాలు సీఎం సమక్షంలోనే రాగి జావను కాచారు. చిన్నారులతో మమేకమైన సీఎం...వారితో కలిసి కింద కూర్చునే రాగి జావను తీసుకున్నారు. కాసేపు వారితో ముచ్చటించారు. పచ్చదనం పెంపులో భాగంగా అంగన్వాడీ ప్రాంగణంలో అంగన్వాడీ సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కతికా శుక్లా, అధికారులు పాల్గొన్నారు.






### పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో

## రెండో సారి దక్కిన పురస్కారం

### వరుసగా రెండో ఏడాది ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏపీ పోలీస్ శాఖ

**(అంకుశం, అమరావతి, జూన్ 20):**
పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్--2026 సందర్భంగా, 2026 జూన్ 19న న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారుల

- మిగతా2లో



# పీఎం కిసాన్ నిధులు విడుదల

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగిన బంగాల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 23వ విడత కింద మొత్తం రూ.18,880 కోట్లలను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. పీఎం- కిసాన్ నిధులతో పాటు రూ.590 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడారు. "ఎన్నికల అనంతరం బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొదటిసారిగా మీ ముందుకు వచ్చే భాగ్యం ఈరోజు నాకు కలిగింది. బంగాల్‌కు మళ్లీ పూర్వ వైభవం వస్తున్నట్లు నాకు అనిపిస్తోంది. సంకెళ్లు తెంచుకుని బంగాల్ సరికొత్త అభివృద్ధి పథంలో పయనిస్తోంది. బంగాల్ గాలిలో ఓ స్వచ్ఛత, ప్రజల ముఖాల్లో కొత్త కాంతి, నమ్మకం స్పష్టంగా తెలుస్తోంది. ఓటు ఎలాంటి మార్పును తీసుకురాగలదో బంగాల్‌ను చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న మార్పు ప్రజాస్వామ్య ప్రక్రియ శక్తిని నిరూపిస్తోంది. "



**గత ప్రభుత్వం సరిహద్దు కంచె ప్రక్రియను అడ్డుకుంది!**

మరోవైపు, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో సరిహద్దు కంచె నిర్మాణం గురించి మోదీ ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఈ ప్రక్రియను అడ్డుకుందని ఆరోపించారు. అయితే, బంగాల్?లో నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వం ఆ ప్రక్రియ తిరిగి ప్రారంభించిందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో అవినీతి, ప్రజల నిధులను దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, ఆ తర్వాత వామపక్షాలు, ఆపై టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ, బంగాల్‌ను అభివృద్ధి చేయలేదని మోదీ విమర్శించారు. బదులుగా, వారు దానిని అక్రమ చొరబాటుదారులకు కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. భారతదేశ అభివృద్ధికి దిక్సూచిగా నిలవగలిగే సామర్థ్యం ఉన్న బంగాల్, ముందుకు సాగడానికి బదులుగా వెనుకబడిపోయిందన్నారు.

**దేశ విభజన సమయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకం**

ఇదిలా ఉండగా, శ్యామా ప్రసాద్ ముఖర్జీకి మోదీ నివాళులర్పించారు. దేశ విభజన సమయంలో బంగాల్‌లోని కొంత భాగం భారతదేశంలోనే ఉండేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. "బంగాల్‌ను పాకిస్థాన్‌లో భాగం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు, కాంగ్రెస్ ఆ కుట్రపూరిత శక్తుల ముందు తలొగ్గింది. ఆ సమయంలోనే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దీనికి వ్యతిరేకంగా గళమెత్తారు. 1947 ఏప్రిల్‌లో ఆయన ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదింపజేశారు. బంగాల్ మొత్తం పాకిస్థాన్‌లో భాగం కాదని ప్రకటించారు. ఫలితంగా, బంగాల్‌ను విభజించాలని భావించిన వారికి అది సాధ్యం కాదని అర్థమైంది. తద్వారా బంగాల్ దేశంలోనే నిలిచిపోయింది. స్వాతంత్ర్యం తర్వాత రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి కూడా, దానిని కాపాడిన అదే స్ఫూర్తి అవసరమైంది" అని మోదీ పేర్కొన్నారు. ఇక, బంగాల్ దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యాన్ని కూడా మోదీ ప్రస్తావించారు. బంగాల్? రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన పరిస్థితుల గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వలస పాలన కాలంలో బంగాల్ అపారమైన బాధలను అనుభవించిందని, ఆ ప్రాంతం ఎన్నో త్యాగాలు చేసిందని, తీవ్రమైన కష్టాలను భరించిందని తెలిపారు. అంతకుముందు, రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుసంవర్ధక రంగాల్లో దేశవ్యాప్తంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనులను మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. బంగాల్ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్

కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని, అయితే ప్రస్తుతం అదే ప్రాంతం దేశ ప్రగతి, అభివృద్ధికి ప్రధాన ద్వారంగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మయూర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పుర్‌లో నిర్వహించిన 'వికాస్ రా ధారా ఒడిశా సారా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు సంబంధించిన సుమారు రూ.47,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ప్రధాని మోదీ, తూర్పు భారత అభివృద్ధినే దేశ అభివృద్ధికి పునాదిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే పూర్వోదయ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన తూర్పు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.

ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను అవకాశాలుగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్రమలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు.



**రాష్ట్రపతికి శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రధాని. ఒడిశా కుమార్తెగా ప్రారంభమైన ఆమె ప్రయాణం దేశ అత్యున్నత పదవికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రపతి వ్యక్తిత్వం, సేవా భావం, అంకితభావం మయూర్‌భంజ్ మాత్రమే కాకుండా మొత్తం ఒడిశా గుర్తింపును మరింత బలోపేతం చేశాయని చెప్పారు. 'ఈ రోజు రాష్ట్రపతి జన్మదినం కావడం విశేషం. ఆమె స్వగ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతితో కలిసి పహాడ్‌పుర్ గ్రామాన్ని కూడా సందర్శించాను' అని మోదీ తెలిపారు.

**పహాడ్‌పుర్‌కు సోలార్ విలేజ్ గుర్తింపు**

పహాడ్‌పుర్ గ్రామాన్ని త్వరితగతిన సోలార్ విలేజ్?గా అభివృద్ధి చేస్తామని ప్రధాని ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. కోణార్క్ సూర్యదేవాలయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పహాడ్‌పూర్ కూడా భవిష్యత్తులో సోలార్ విలేజ్?గా ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గిరిజన యువతకు అవకాశాలు**

గిరిజన సమాజ అభ్యున్నతి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశమని ప్రధాని స్పష్టం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విద్యాసంస్థలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

**మయూర్‌భంజ్‌తో ప్రత్యేక అనుబంధం**

మయూర్‌భంజ్ ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ప్రధాని అన్నారు. ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలే తనను పదేపదే ఈ ప్రాంతానికి రప్పిస్తున్నాయని చెప్పారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

**పండుగల సందడిలో అభివృద్ధి వేడుక**

ప్రస్తుతం ఒడిశా పండుగల సంబరాల్లో మునిగిపోయిందని ప్రధాని పేర్కొన్నారు. ఇటీవల గణ్ పర్బా ఉత్సవాలు ఘనంగా జరిగాయని, ఇప్పుడు జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. మయూర్‌భంజ్‌లో జరిగే బారిపద రథయాత్రపై కూడా ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ పండుగల వాతావరణంలోనే అభివృద్ధి, ప్రజాస్వామ్య ఉత్సవం కూడా కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

**రాష్ట్రపతి-ప్రధాని ప్రత్యేక పూజలు**

కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గిరిజనుల పవిత్ర ఆరాధనా స్థలాలైన సంతాలి జాహిరా, హో జాహిరా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఒడిశాలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, శక్తి రంగాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. తూర్పు భారత అభివృద్ధే దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ఒడిశా ఆ మార్పుకు కేంద్రబిందువుగా మారుతోందని అన్నారు.

# 8వ పే కమిషన్ కీలక దశ పూర్తి..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం తన కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నుంచి వినతులు, మెమొరాండంలు స్వీకరించే ప్రక్రియ జూన్ 15వ తేదీతో ముగిసింది. ప్రస్తుతం ఈ డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించే పనిలో కమిషన్ నిమగ్నమైంది. తుది సిఫార్సులు చేసే ముందు ఈ డిమాండ్లన్నింటినీ కూలంకషంగా అధ్యయనం చేయనుంది.

2025 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిషన్‌కు, తన నివేదికను పూర్తి చేయడానికి దాదాపు 10 నెలల సమయం కేటాయించారు. ఈ సిఫార్సుల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 55 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్ల వేతనాలు, పెన్షన్లు, ఇతర అలవెన్సులలో మార్పులు జరగనున్నాయి. దీంతో కోటి మందికి పైగా ప్రజలు ఈ కమిషన్ సిఫార్సుల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లు ఇవే..**

ఉద్యోగ సంఘాలు తమ మెమొరాండంలలో ప్రధానంగా కొన్ని కీలక అంశాలను ప్రస్తావించాయి. ముఖ్యంగా, జీతాల పెంపులో కీలకమైన ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను గణనీయంగా



పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని సంఘాలు 3.15 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను అమలు చేయాలని కోరుతున్నాయి. దీంతో పాటు కనీస మూల వేతనాన్ని భారీగా పెంచాలని కూడా విజ్ఞప్తి చేశాయి.

అంతేగాక ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్‌గా ఉంది. వీటితో పాటు ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ), రిస్క్ పే, బోనస్‌లు, సెలవు ప్రయోజనాలు, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను మెరుగుపరచాలని కోరాయి.

**ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌పైనే ఉత్కంఠ**

వేతన సవరణలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అత్యంత కీలకం. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత మూల వేతనాన్ని కొత్త వేతన స్కేల్‌కు మార్చడానికి ఉపయోగించే గుణకాన్నే ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటారు. ఈసారి ప్రభుత్వం 2.5 కంటే ఎక్కువ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను ప్రకటించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే, ఉద్యోగ సంఘాలు మాత్రం 3.15 ఆశిస్తున్నాయి. దీనిపై కమిషన్ ఏ మేరకు సిఫార్సు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కమిషన్ ఢిల్లీ, లడఖ్, జమ్మూ కశ్మీర్, హైదరాబాద్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాలలో సంప్రదింపులు పూర్తి చేసింది. రానున్న రోజుల్లో జూలై వరకు లక్నో, భువనేశ్వర్, కోల్‌కతాలలో పర్యటించి ఉద్యోగ సంఘాలతో సమావేశం కానుంది. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం 2026 జనవరిలో కరవు భత్యం (డీఏ), కరవు ఉపశమనం (డీఆర్) 2 శాతం పెంచి, మొత్తం రేటును 60 శాతానికి చేర్చింది. తదుపరి డీఏ పెంపు ఈ ఏడాది మే, జూన్ నెలల ఏఐసీపీఐ-ఐడబ్ల్యూ గణాంకాలపై ఆధారపడి ఉంటుంది.

## విలువలను కాపాడాలి... భావితరాలకు అందించాలి

-మొదటిపేజీ తరువాయి

రాజ్ కపోతాసనం, పవర్ యోగా వంటి ఆసనాలను రామ్ దేవ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."బాబా రామ్ దేవ్‌తో నాకు 30 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. రామ్ దేవ్ బాబా యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వేలాది మంది స్వచ్ఛంధంగా వచ్చి రామ్ దేవ్ బాబా దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారు. యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన రామ్ దేవ్ బాబాకు దేశ ప్రజల తరపున కతజ్ఞతలు. నేను 30 ఏళ్ల నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాను... రామ్ దేవ్ బాబా యోగాను ప్రమోట్ చేస్తున్నారు. టెక్నాలజీ వితవుట్ అడిక్షన్ అనే విధానంలో వెళ్లాలి... దీనికి ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరిస్తాయి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానం అవుతాయి. అమరావతి, విజయవాడల్లోని వివిధ ప్రాంతాల్లో యోగాభ్యాసం చేస్తూ.. మీడియా ద్వారా ప్రచారం చేయడానికి సంకల్పించిన రామ్ దేవ్ బాబాకు ధన్యవాదాలు. ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబాను కోరుతున్నాను. యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి. ప్రస్తుత తరానికి యోగా సాధనను అలవాటు చేస్తే... అద్భుతమైన భవిష్యత్తును అందించినట్టే. యోగాకు ప్రాచుర్యం లభించేలా చేయడంతోపాటు... రాష్ట్రంలోని వివిధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర నిర్వహిస్తున్నాం. దాంట్లో భాగంగా ఉండవల్లి గుహల వద్ద యోగా సాధన చేయడం విశేషం. 6--7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహలకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది. పద్మనాభ స్వామి ఈ ఉండవల్లి గుహల్లో కొలువై ఉన్నాడు."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఉండవల్లి గుహల వద్ద తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించిన రామ్ దేవ్ బాబా సీఎం చంద్రబాబు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రామ్ దేవ్ బాబా మాట్లాడుతూ..." యోగా మన దేశానికి గర్వకారణం. సీఎం చంద్రబాబు ముఖ్య అతిధిగా రమ్మన్నారు.. కానీ యోగా అతిథిగా వచ్చాను. ఈ వయస్సులో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు అభివద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు కషి చేస్తున్నారు. ఏక్ భారత్... శ్రేష్ట్ భారత్ అనే నినాదంతో ప్రధాని పని చేస్తున్నారని పేర్కొన్నారు.

## విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యం. 365 రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ అప్పారెల్ -- గార్మెంట్స్ పాలసీ 2024--29 పాలసీ తీసుకొచ్చాం. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగంలో రూ.10,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. 93 వేల మంది నేతన్నలకు 50 ఏళ్లకే పెన్షన్లు అందజేస్తున్నాం. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం

థ్రిఫ్ట్ పథకం కింద ప్రతి బడ్జెట్ లో రూ.5 కోట్లు చొప్పున కేటాయిస్తున్నాం.

15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నాం. 2024--25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశాం. 2025--26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు సరఫరా చేశాం. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాం. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్--వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే...వాటిలో 4 చేనేత రంగానికే వచ్చాయి. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా ఉచిత విద్యుత్ పథకం అమలు. ఏప్రిల్ 1 నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ. 8,640లు లబ్ధి. మరమగ్గం నేతలన్నలకు నెల రూ.1,860లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి. ఈ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చిస్తున్నాం. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఆద్యం, టాటా తనేరియా, కో ఆప్టెక్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తిరుమల తిరుపతి దేవస్థానంతో కూడా ఒప్పందం చేసుకున్నాం. చేనేత వస్త్రాలు, హస్త కళారూపాలు ఒకే చోట విక్రయించేలా షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నాం.

చేనేత కార్మికులకు రంగులు వేయడం, బ్లీచింగ్ ఛార్జీలు వేతనాలు పెంచాం. బ్లీచింగ్ ఛార్జీలను రూ.129 నుండి రూ.148కు, డైయింగ్ ఛార్జీలను రూ.362 నుండి రూ.434కు పెంచడం జరిగింది. అదేవిధంగా బెడ్‌షీట్లు నేసే నేతన్నల వేతనాన్ని రూ.83 నుండి రూ.100కు, టవల్స్ నేసే నేత కార్మికుల వేతనాన్ని రూ.31 నుండి రూ.43కు పెంచడం జరిగింది. రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారుల గుర్తించాం. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 19 లేపాక్షి షో రూమ్ ల ఉన్నాయి. లేపాక్షి షో రూమ్ లను ఆధునీకరిస్తున్నాం. కొత్తగా రాజమండ్రి ఎయిర్ పోర్టులో లేపాక్షి షో రూమ్ ఏర్పాటు. కళాక్షి వాట్సాప్, తరంగా సేవ పేరుతో ఆన్ లైన్ లోనూ హస్త కళల విక్రయాలు. విదేశాల్లోనూ 'లేపాక్షి' శాఖలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో రెండో సారి దక్కిన పురస్కారం

-మొదటిపేజీ తరువాయి

సదస్సులో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ ఎ. రమాదేవి, ఐపీఎస్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా అనుకూలంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కనబరిచిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించింది. గత ఏడాది కూడా ఇదే పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్, వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. ఇది రాష్ట్ర పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది నిబద్ధత, వత్తి నైపుణ్యం, సేవా దక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సేవల్లో భాగస్వాములైన ప్రతి అధికారి, సిబ్బంది కషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత వేగవంతమైన, సాంకేతికత ఆధారిత మరియు నాణ్యమైన సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి పొరపాటున అబుదాబిలోని పరీక్ష కేంద్రం కేటాయించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం జూదం ఆడటం మానుకోవాలి అంటూ ఆయన మండిపడ్డారు. ఈ ఘటన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్న రాహుల్, విద్యా వ్యవస్థ మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'నాగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి నెలరోజులుగా నీట్ రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్నాడు. పరీక్షకు ఒక్కరోజు ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్ష కేంద్రం అబుదాబి ఉంది. ఆ విద్యార్థికి పాస్‌పోర్ట్ లేదు. కుటుంబానికి విదేశాలకు పంపే ఆర్థిక స్థోమత లేదు. అంత తక్కువ సమయంలో ప్రయాణ ఏర్పాట్లు కూడా అసాధ్యం. దీంతో అతడు రాత్రంతా ఏడుస్తూ గడిపాడు. పరీక్ష రాయనని కూడా చెప్పాడు. ఆ పరిస్థితిలో అభ్యర్థి ఎంత మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నాడో ఊహించగలమా?" అని రాహుల్ ప్రశ్నించారు.

**'అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదు'**

ఒక విద్యార్థి తన సొంత నగరంలో కూడా పరీక్ష కేంద్రం పొందలేని పరిస్థితి ఎలా వచ్చిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ విద్యార్థి కూడా పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పరిస్థితిని ఎదుర్కోకూడదని అన్నారు. కానీ వాస్తవానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్?టీఏ పరీక్షిస్తోందని ఆయన విమర్శించారు. ఒక విద్యార్థికి స్వస్థలంలో కేంద్రం కేటాయించలేని వ్యవస్థ, విదేశీ కేంద్రాన్ని కేటాయించే స్థాయికి చేరితే అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల రాజస్థాన్‌లోని కోటాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో కూడా చెప్పానని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్నది విద్యా వ్యవస్థ కాదని, ఒక తరం యువత డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను దోచుకునే వ్యవస్థగా మారిందని ఆరోపించారు. నాగ్‌పుర్‌కు చెందిన అభ్యర్థికి పరీక్ష కేంద్రం అబుదాబిని కేటాయించింది. దీనిపై ఆ అభ్యర్థి ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన

# ప్లాస్టిక్ నిర్మూలన ప్రజలందరి బాధ్యత





- ప్రసన్నాయనపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ..

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 20 :** ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ లోని ప్రసన్నాయనపల్లి గ్రామంలో "ప్లాస్టిక్ రహిత సమాజం మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్" అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ సంపద తయారీ కేంద్రంలో తయారైన వర్మీ కంపోస్టును అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా గ్రామంలోని రైతులకు అమ్మకాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు వారు వెళ్లే సమయాన్ని తెలియజేస్తూ షెడ్యూల్ ఏర్పాటు చేయాలన్నారు.

- అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశంపై మహిళలతో నిర్వహించబడిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్లాస్టిక్ నిర్మూలనలో, వాడకం తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ర్యాలీ ద్వారా సచివాలయం వద్దకు వచ్చి అక్కడ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 200 మొక్కలు చొప్పున నాటాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన అనేది ఒకరి చేత కాదని, మహిళలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రయత్నం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా శక్తివంతమైన పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు విశేషంగా కృషి చేయాలని, ఎవరు కూడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించి పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ప్రసన్నాయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని మహిళలకు సూచించగా, వారు కూడా రెండు నెలల లోపు గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలిస్తామని మహిళలు తెలిపారు. ఆ తర్వాత స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపిడిఓ, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో అట్టహాసంగా అభివృద్ధి - సంక్షేమం' విజయోత్సవ సభ!

- హాజరైన శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఎమ్మెల్సీ తిప్పేస్వామి మడకశిర ర్యాలీ.




**అంకుశం న్యూస్ మడకశిర జూన్ 20:** ప్రజా విశ్వాసమే పునాదిగా, 'నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' అనే మూడు మూలస్తంభాలపై విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరిస్తూ, ఈరోజు మడకశిర పట్టణంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" విజయోత్సవ సభను అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ, అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం నడుమ జ్యోతిరావ్ పూలే సర్కిల్ వరకు అత్యుత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తిప్పేస్వామి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన చారిత్రాత్మక సభలో గౌరవ శాసనసభ్యులు ప్రసంగిస్తూ.. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో అందించిన పారదర్శక సుపరిపాలనను, ప్రతి గడపకూ చేర్చిన సంక్షేమ ఫలాలను ప్రజలకు సగర్వంగా వివరించారు. నిరుపేదల ఆకలి తీరుస్తున్న 'అన్న క్యాంటీన్ల' పునరుద్ధరణ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం 'తల్లికి వందనం', నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా 'మెగా డీఎస్సీ', రైతన్నలకు అండగా 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ', మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 'ఉచిత బస్సు ప్రయాణం'.. తదితర పథకాలతో ప్రతి వర్గానికిచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందడుగు వేస్తోందని స్పష్టం చేశారు. అవినీతి రహిత పాలన - కూటమి నిబద్ధత:లి ఒక్క రూపాయి లంచం లేకుండా, రెవిన్యూ అధికారుల సమన్వయంతో ఒకే రోజులో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందజేయడమే మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకుల నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. తన గెలుపుకు అహర్నిశలు శ్రమించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, పసుపు సైనికులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రాణం ఉన్నంత వరకు వారికి రుణపడి ఉంటానని ఉద్వేగంగా ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలి: మడకశిర నియోజకవర్గానికి ఉన్న 'ఒకసారి గెలిపించి, అభివృద్ధి జరుగుతున్న సమయంలోనే మరొకరిని నమ్మి మోసపోయే' శాపాన్ని రాబోయే ఎన్నికల్లో తిరగరాయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మడకశిర అభివృద్ధికి కూటమి ప్రభుత్వమే శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, మరియు మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసే అవకాశం ఉన్నా, ప్రతి చోటా తెలుగుదేశం కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పసుపు జెండా ఎగరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ధర్మవరం లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 20:** ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రసిడెంట్ శ్రీమతి YS షర్మిలరెడ్డి గారి ఆదేశాల మేరకు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు.. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత, రైతు సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రతి భారతీయుడి గొంతుక వినిపించేందుకు, సమ సమాజ స్థాపన, సోదరభావంతో కూడిన భారతదేశ కోసం మీరు చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. మీరు ఆయురారోగ్యాలతో, ఆనందంతో, మరింత శక్తి సామర్థ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరాజు, వెంకటేష్ బహుజన నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవలకు "ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ అచ్చివర్స్ వారిచే 2026 . డాక్టరేట్ అవార్డు అందుకున్న "ధర్మవరం గొడుగు నాగరాజు "



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 20:** గత ఫస్ట్ కోవిడ్ సమయం లో సేవ కార్యక్రమం గాను తనకు ఈ అవార్డు ఇంటర్నేషనల్ పీస్ అఫ్ కౌన్సిల్ అచీవర్స్ డాక్టరెట్ అవార్డు వచ్చిందని ధర్మవరం రాష్ట్ర మత్స్య కార్మిక సంఘం నాయకులు బీజేపీ నాయకులు గొడుగు నాగరాజు శనివారం తెలియజేసారు. తనకు ఈ అవార్డు వచ్చిన సందర్భంగా అప్పట్లో పాల్గొన్న,బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ గారు, ఆకృతి ఫౌండేషన్ చైర్మన్ కటారి రమాదేవి గారు, బిజెపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంకాల్ రెడ్డి గారు, అంబటి సతీష్ గారు, ఆర్డీవో మధుసూదన్ గారు, డిఎస్పి రమాకాంత్ గారు,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గారు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గారు సాకే ఓబులేసు గారు బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ గారు, గుండా పుల్లయ్య,శంకర్ చంద్ర, చట్ట నారాయణస్వామి, జింక రామ శేఖర్ గారు, పూజారి చౌడప్ప, గజ్జల ఓబులేసు, శంకర్ చంద్ర, పూజారి విశ్వనాథ్, గొడుగు సాయికుమార్, ధర్మవరం మారుతి నగర్ 37 వ వార్డు ప్రతి ఒక్కరూ వచ్చి సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదములు ప్రత్యేకంగా మీడియా మిత్రులకు పోలీస్ వారికి ఆయన తన ధన్యవాదములు తెలుపుకున్నారు

## క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రతి సమస్యని సీరియస్ గా తీసుకోవాలన్న ఎమ్మెల్యే సునీత



**అంకుశం, అనంతపురం, జూన్:20 :**ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సీరియస్ గా తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతతో చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ.. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, పింఛన్లు, వ్యవసాయ పరికరాలు కావాలని, ఉద్యోగాలు, పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకుని వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమయ్యే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అలాగే పదే పదే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# ట్రైన్ లో చిరు వ్యాపారి ట్రై న్ మారుతుండగా ప్రమాదం




**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 20:** రైల్లో సమోసాలు విక్రయించే చిరు వ్యాపారి సత్య బాబు (55) (దుర్గాడ) అనపర్తిలో రైలు ఎక్కుతుండగా కాలుజారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శనివారం విశాఖపట్నం నుండి రాజమహేంద్రవరం వైపు బయలుదేరిన సింహాద్రి ఎక్స్ప్రెస్ లో అనపర్తి వరకు వచ్చి ఒకటవ ప్లాట్ ఫాం నుండి మూడవ ప్లాట్ ఫామ్ కు మరో రైలు ఎక్కేందుకు వెళ్ళగా ఆ రైలు వెళ్లిపోవడంతో మళ్లీ ఇదే సింహాద్రి ఎక్స్ప్రెస్ ఎక్కేందుకు ప్రయత్నించడంతో కాలు జారి రైలు కింద పడినట్లు తెలుస్తోంది.కాగా ఈ ప్రమాదంలో కాళ్లు నుజ్జునుజ్జై తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం బాధితుడిని అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే తీవ్ర గాయాలై అధిక రక్త స్రావం కారణంగా చికిత్స పొందుతూ సత్యబాబు మృతి చెందాడు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అనంతలో ఏఎస్ఐలుగా పదోన్నతులు

- పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ గారికి ఏఎస్సైల కృతజ్ఞతలు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 20:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు సహాయ సబ్ ఇన్స్పెక్టర్లు (ASI) గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో... పదోన్నతి పొందిన అధికారులు జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి ఈరోజు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఏఎస్సైలుగా పదోన్నతి కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపినందుకు జిల్లా ఎస్పీ గారికి వారు పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం...వీరంతా జిల్లా అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. తమ పదోన్నతికి సహకరించి, ఇందుకు కృషి చేసిన ఉన్నతాధికారులకు, పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులకు మరియు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి ఈ సందర్భంగా ఏఎస్సైలు ప్రత్యేక ధన్యవాదాలు వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వానికి ఆకర్షితులై టీడీపి లోకి చేరిన 24వ వార్డు వైసీపీ ఇంచార్జ్ సమీర్ ఖాన్ మిత్రబృందం



**అంకుశం న్యూస్,కదిరి, జూన్:20:** శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి పట్టణం 24వ వార్డు వైసీపీ ఇంచార్జ్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున టీడీపీ లో కి చేరిన యువత.పార్టీ లో చేరిన వారిని టీడీపీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.పార్టీలో చేరిన వారు నజీర్ ఖాన్,యూనుస్,ఐస్ బాబ్జన్,కటిక ఇబ్రాహీం, అల్లబక్షు, రిజ్వాన్, హుసేన్, అబిద్,జావిద్, నవాజ్,తదితరులు పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు,స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ సి పి ఎస్ టి సెల్ ప్రధాన సభ్యులుగా సాకే సాయి కిరణ్



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 20:** శ్రీ సత్యసాయి జిల్లాది"వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ" యస్టి సెల్దిఎక్స్ క్యూటి మెంబర్ గాదిసాకే.సాయికిరణ్ నియమించిన "శ్రీ. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారిని" శాలువదిపులబోకేతో సత్కరించి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో "వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ" రాష్ట్ర యస్టి సెల్దిసంయుక్త కార్యదర్శిదిదేవరకొండ రమేష్, యస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శిదిచౌడప్ప,సాకే.వెంకటేష్, కునుతూరు గోపాల్, పి.కుళ్ళయప్ప,పి.శ్రీనివాసులు, ఎ.నారాయణరెడ్డి, పి.లక్ష్మీనారాయణ, సాకే శ్రీనివాసులు, దాసరి యుగంధర్, గుట్టూరు రమేష్,చైతన్యరెడ్డి, నామాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా దేవరకొండ రమేష్ మాట్లాడుతూ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో "యస్టి" (ఎరుకుల) కులస్థులకు రాష్ట్రస్థాయిలో అయితేనేం, జిల్లా స్థాయిలో అయితేనేం సముచితస్థానం "శ్రీ. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు" కల్పించారని కావున అన్నయ్య కోసం అహర్నిశలు కష్టపడి 2029 లో ధర్మవరానికి "యంఎల్ఎ" గా గెలిపించుకుంటామని తెలిపారు.

## ఉరవకొండలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 20 :** ఉరవకొండ మండల కేంద్రంలోని 11 వార్డులోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసిన చిన్నారులకు వీడ్కోలు పలికి స్థానిక ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతిలో చేర్పించారు.ఈ సందర్భంగా అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక,మానసిక వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయన్నారు.ప్రీస్కూల్ విద్యతోపాటు ఆటపాటల ద్వారా చిన్నారులకు బోధించడంతో చిన్నపిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు.బాల్యంలోనే విద్య,పరిశుభ్రత,మంచి అలవాట్లు,పోషకాహారంపై అవగాహన కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు ఉన్నతంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆర్.గాయత్రి భాయి,డిబి.నూర్జహాన్,కేఎం. జ్యోతి,ఆయాలు నాగవేణి,లక్ష్మీదేవి,చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఇంటర్ అడ్మిషన్లు జోరు జోరు!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 20:** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బాలికలకు అన్ని సౌకర్యాలు ఉచితంగా ప్రభుత్వం కల్పించడం తో ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో అడ్మిషన్లు జోరు ఊపందుకుంది. ప్రధమ, ద్వితీయ సంవత్సరశీ చేరే విద్యార్థిని ల సంఖ్య పెరుగుతోంది ప్రస్తుతం నూతనముగా చేరే విద్యార్థినిలు త్వరగా చేరాలని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ అధ్యాపకులు మల్లికార్జున, ప్రభాకర్, పెద్దన్న, తదితరులు పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ప్రిన్సిపాల్ వనిత వాణి విద్యార్థినిల అడ్మిషన్లు పరిశీలించడం జరిగింది.విద్యార్థిని లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే కఠిన చర్యలు





- ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక
- కక్కలపల్లి కాలనీలోని 2అంగన్వాడి కేంద్రాల పరిశీలన
- పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, తినిపించి.. తాను తిన్న ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 20:** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని 2అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వంటగది, భోజన ఏర్పాట్లు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరవుతున్నారు.. వారికందించే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా లేదా వంటి అంశాలను కూడా తెలుసుకున్నారు. అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే లో కూడా పాల్గొని.. పిల్లలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించి, భోజనం తినిపించారు. అలాగే ఎమ్మెల్యే సునీత కూడా పిల్లలతో పాటు భోజనం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యల గురించి ఆరా తీయగా.. ప్రహరీ గోడ లేక పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ రెండు అంగన్వాడి కేంద్రాలతో పాటు గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ అన్నీ పక్క పక్కనే నిర్మించడం వలన ఇబ్బంది తలెత్తుతోందన్నది గమనించారు. వెంటనే మండల అధికారులను, ఇంజనీర్లను పిలిపించి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంత నిధులు అవసరం కావచ్చని అడిగారు. దీనికి సుమారు 10లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మించవచ్చని అధికారులు తెలిపారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆరోగ్యం, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ఇలాంటి సమయంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఒక తప్పు చేసినా..ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. ఇలాంటి వాటిని సహించబోమన్నారు. ప్రతి సమస్యను సీరియస్ గా తీసుకోవాలి. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సీరియస్ గా తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతతో చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ.. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, పింఛన్లు, వ్యవసాయ పరికరాలు కావాలని, ఉద్యోగాలు, పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకుని వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమయ్యే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అలాగే పదే పదే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడమే స్వచ్ఛభారత్ లక్ష్యం

- నల్లమాడ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యతను గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకుల ర్యాలీ



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,నల్లమాడ,జూన్:20:** నల్లమాడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత పాలన, మార్కెట్లు అనే ప్రత్యేక అంశంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన వాతావరణం,నీరు, భూమి మొత్తం కాలుష్యం కావడం జరుగుతున్నది,దీనివలన మానవాళికి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉంది మనం నిత్యం వాడే ప్లాస్టిక్ కవర్లకు బదులు కాటన్,జ్యూట్ తో తయారు చేసినటువంటి సంచులు వాడడం అలవాటు చేసుకోవాలని కోరారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని వాటిని పరిరక్షించుకోవడం అత్యంత ఆవశ్యకమని వారు తెలిపారు.నల్లమాడ హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణం నాయుడు మాట్లాడుతూ మనం వాడే ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలిసి పోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది.మనం రోజు వాడే ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలిసిపోవడానికి దాదాపుగా 50 సంవత్సరాలు పడుతుంది.ప్లాస్టిక్ వస్తువును తగ్గించి వాటి స్థానంలో గాజు స్టీల్ రాగి మొదలగు వాడితో తయారైన వస్తువులను వాడినప్పుడే మనం పర్యావరణాన్ని కాపాడుకోగలము, మనం వాడే ప్లాస్టిక్ లో దాదాపుగా 9% మాత్రమే మనం రీసైక్లింగ్ చేయగలుగుతున్నాము 12 శాతం కాల్చివేయడం ద్వారా మిగిలిన 79% సముద్ర నీటిలోనూ భూమి మీద మేటలుగా మిగిలిపోతుంది.ఇది మానవాళికి ప్రమాదకంగా మారి వాతావారణాన్ని పూర్తిగా కలుషితం చేస్తున్నది,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్థానంలో కాటన్ తో తయారు సంచులు, స్టీల్ ,గాజు, రాగి ఇలాంటి వస్తువులు ఉపయోగించాలని , ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని,చెట్టు నరకడాన్ని అరికట్టాలని,అడవులు రక్షించుకొనుట మన అందరి బాధ్యత అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి దాదాసాబ్,నాయకులు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కోట్లో మంజూరెడ్డి,పఠాన్ బాబావలి,మైలే రామచంద్ర,వై నరసింహులు,జనసేన అధ్యక్షులు మహేష్,మగ్గం చంద్ర పారిశుద్ధ కార్మికులు అలంక నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి భారీ సబ్సిడీలు...

రైతుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం చేయూత!

-రైతులు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు : ఏపీఓ సావిత్రి

-ఆసక్తిగల రైతులు ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోండి

**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 20:** మండలంలోని ఐదు ఎకరాల లోపు (రెండున్నర ఎకరాలు) అర్హులైన రైతులు తమ భూముల్లో పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టి, స్థిరమైన ఆదాయం పొందేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చక్కని అవకాశాన్ని కల్పిస్తోంది. వివిధ రకాల పండ్ల మరియు పూల మొక్కల సాగుకు ప్రభుత్వం ఎకరాకు భారీగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తోంది. రైతుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం చేయూతనిచ్చేలా పండ్ల తోటల పెంపకానికి భారీ సబ్సిడీలు ఇస్తోంది.

**ఈ పథకం ద్వారా లభించే సబ్సిడీ వివరాలు ఇలా ఉన్నాయి:**

మామిడికి ఎకరానికి 70 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 1,09,950, జీడిమామిడికి ఎకరానికి 70 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 98,684, నిమ్మకు ఎకరానికి 110 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 1,46,310, బత్తాయి/చీని పంటకు ఎకరానికి 100 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 1,37,750, జామకు ఎకరానికి 110 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 1,46,971, తైవాన్ జామకు ఎకరానికి 444 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 2,51,224, కొబ్బరికి ఎకరానికి 60 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 99,183, సాపోటకు ఎకరానికి 60 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 95,585, చింతకు ఎకరానికి 40 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 68,403, సీతాఫలానికి ఎకరానికి 240 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 2,14,178, దానిమ్మకు ఎకరానికి 267 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 2,16,417, నేరేడుకు ఎకరానికి 40 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 68,163, అంజూరకు ఎకరానికి 310 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 1,67,323, ఆపిల్ బేర్(పెద్ద రేగు పండ్లు)కు ఎకరానికి 320 మొక్కలు, 2 ఏళ్లకు రూ. 1,26,186, గులాబీ తోటకు 0.25 ఎకరానికి 500 మొక్కలు, 2 ఏళ్లకు రూ. 62,355, మల్లెతోటకు 0.25 ఎకరానికి 400 మొక్కలు, 2 ఏళ్లకు రూ. 55,124, మునగకు 0.25 ఎకరానికి 112 మొక్కలు, 2 ఏళ్లకు రూ. 27,515, పామాయిల్‌కు ఎకరానికి 60 మొక్కలు, 3 ఏళ్లకు రూ. 55,771, మరియు డ్రాగన్ ఫ్రూట్‌కు 0.50 ఎకరానికి 900 మొక్కలు (225 సిమెంట్ స్తంభాలు), 3 ఏళ్లకు రూ. 2,00,714 సబ్సిడీని ప్రభుత్వం మంజూరు చేస్తుంది.



**ఏపీఓ సావిత్రి, డ్వామా విభాగం రాప్తాడు మండలం**

రైతులు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు: ఏపీవో సావిత్రి, డ్వామా విభాగం, రాప్తాడు. రైతులు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు ఆర్జించవచ్చని డ్వామా విభాగం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఏపీవో సావిత్రి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు గడించవచ్చు. ఎంచుకున్న పంటను బట్టి 2 లేదా 3 సంవత్సరాల పాటు మొక్కల నిర్వహణ వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ఆసక్తి గల రైతులు ఈనెల 30వ తేదీ లోపల తమ గ్రామ లేదా మండల కార్యాలయాల్లోని ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి," అని వివరించారు.

# ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం - కార్యక్రమము

**అంకుశం,పోరుమామిళ్ల, కడప, జూన్ 20:** పోరుమామిళ్ళ మండలం, కమ్మవారిపల్లె ఎస్ పి ఎస్ ఫంక్షనహాలు నందు 20-06-2026 తేదీన 25-2026 విద్యా సంవత్సరంలో పోరుమామిళ్ళ మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యందు 10వతరగతి చదివి మార్చి202 6 నాజ పరీక్షలలో ఉత్తనమ ప్రతిభ కనబరచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన అన్ని పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్ఆర్ఐ శ్రీ గడ్డం వెంకటరమణయ్య, దంపతులు వారి తల్లిదండ్రులు క్రీ॥శే చిన్నవెంకటయ్య, సుబ్బవ్రతుల్లో జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహక బహుమతులు గా మొదటి బహుమతి 7,116 రూ; ద్వితీయ బహుమతి 5116 రూ ; తృతీయ బహమతి 3,116 రూ అందజేయడమైనది.

ఈ కార్యక్రమంలో 'సభాధ్యక్షులు శ్రీ గుండెబోయిన శ్రీనివాసులు గారి ఆద్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కడప జిల్లా విద్యాశాఖాధికారి గారు గౌ" శ్రీ డా" యస్. షంషుద్దీన్ గారు హాజరైనారు. అలాగే అన్ని పోరుమామిళ్ళ మండలల విద్యాశాఖాధికారులు శ్రీ యం. ఓబులేసుగారు, ఒ ఎ. కొండ శెట్టి గారు మరియు ఉన్నత పాంశాలల ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రముఖులు హాజరైనారు .

ఈ సందర్భంగా డిఈఓ గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ : నైతిక విలువలతో కూడిన కథలను విద్యార్థులకు; తల్లిదండ్రులకు పిల్లలను నేటి సమాజంలో ఎలా పెంచాలో మరియు గురువుల ప్రాధాన్యతను ఎంతో చకటిని ఉదాహరణలతో సవివరంగా తెలియజేశారు.



అలాగే ఈ ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న, గడ్డం వెంకటరమణ, కమలమ్మ దంపతులకు ఈ ప్రాంతం వారు ఎంతో ఋణపడి ఉండాలన్నారు. వారుచేసే సామాజిక సేవ ఆమోధుమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఎస్ ఏ సెక్టోరియల్ ఆఫీసర్స్ (శ్రీ. టి. విజయ భోసం కమ్మాయు శ్రీ వి. జాఫర్ గార్లూ: మండల విద్యాశాఖ అధికారులు శ్రీ టీ.ఓ బలేసు గారు మరియు శ్రీ ఎ. కొండశెట్టి గాళ్లు : కార్యనిర్వాహకులు శ్రీ గుండెబోయిన శ్రీనివాసులు గారు మరియు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గారు, వెంకటసుబ్బమ్మ గారు, ఆరోగ్యవాణి గారు, విజయ్ కుమార్ రెడ్డి గారు, శివకుమార్ గాలు మల్లీశ్వరి గారు జేమ్స్ గారు, కరిముల్లా గారు, మల్లీశ్వరి గారు, గురుమూర్తి గారు, మరియు ఉపాధ్యాయులు బాలరాజు గారు, పి. రమణారెడ్డి రామోహన్, వెంకటరెడ్డి, చంద్రగేఖర్, సిద్దారెడ్డి, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, పుల్లరయ్య, రమణరెడ్డి, సుబ్రమణ్యం,రమణ, కష్ణారెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,జూన్:20:** శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి నియోజకవర్గం, నల్లచెరువు మండలం, పెద్దలంపల్లి కి చెందిన టీడీపీ నాయకుడు రమేష్ నాయుడు నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో పాల్గొని వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం.. ప్లాస్టిక్ రహిత పాలనను ప్రజలకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శనివారం ఉదయంసింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం






అంకుశం న్యూస్ జూన్ 20 మండల కేంద్రం నందు "స్వచ్ఛ- ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ప్లాస్టిక్ రహిత పాలన మార్కెట్ గ్రీన్ షాప్‌లి ను ప్రారంభించారు. అనంతరం సిద్దరాంపురం రోడ్డునకు చెట్లను ఎంపీపీ దాసరి సునీత నాటారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో పర్యావరణానికి పెన్నుభూతంగా మారిన ఈ ప్లాస్టిక్కు అరికట్టాలంటే సహజమైన వస్తువులను వాడాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పర్యావరణాన్ని రక్షించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. గ్రీన్ షాపును ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వస్తువులకు కూరగాయలను ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సదాశివమ్ డిప్యూటీ ఎంపీడీవో సుకన్య పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు పెద్దప్ప, బాబావలి, బుల్లె నారాయణస్వామి అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ ని కలిసిన టిడిపి నాయకుడు



**సింగనమల అంకుశం న్యూస్ జూన్ 20:** సీఐ రాగిరి రామయ్య ను ఉల్లి కంటి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చలమయ్య శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక స్టేషన్ కి వెళ్లి సిఐ కు శాలువా కప్పి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. మండల పరిస్థితులను, సమస్యలను ,సిఐకు తెలియజేశారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు తెలిసిన వెంటనే తమకు తెలియజేయాలని సిఐ చలమయ్య కు తెలిపారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్టు సిఐ పేర్కొన్నారనీ చలమయ్య తెలిపారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీ అల్లుడు శశిభూషణ్ పటేల్



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం,జూన్:20:** పెనుకొండ నియోజకవర్గం,రొద్దం మండలం మరవ పల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు సంజీవప్ప గుట్టూరులోని వారి స్వగృహం నందు,మరణించగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ 20 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 20:** హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసి రూ 10 లక్షలు చొప్పున విరాళం అందజేసిన హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్తలు వడ్లమూడి లలిత్ కుమార్, యలమంచిలి కృష్ణారావు మహాయజ్ఞంలా నిత్యం లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణకు సహకారం అందించిన దాతలను అభినందించిన చైర్మన్